
ఓమ్.

శ్రీ

శ్రీ పార్వతీ సమేత పరమేశ్వరాయనమః



బర్త్రిశిలేశ్వర శతకము.


ఇయ్యది

నెమలికంటి బాపయ్యచేతఁ

రచియింపఁబడి

మల్లాది సోమయాజులగారిచేఁ

పరిశోధింపఁబడి




ఆర్యవైశ్య ముద్రాక్షరశాలయందు ముద్రింపఁబడియె.

గుంటూరు.

1925

వెల 0-3-0.





చ. సిరి చెలువొందఁ బర్హిపురమందుఁ దనరఁ జేరి భజింపు మందభూ
ధరసుతనారాయణఁ గలసి ధన్యతఁ బ్రోచెదవీవు స్తుతింతు స
త్కరతు, నమంతు దాంతు, నతశాంతు సుఖప్రదమోక్ష లక్ష్మికై
భవభవపాశనాశన బర్హిపిలేశ మహేశ యీశ్వరా.

చ. సిరులతమాఁ బడితాపంకి తేర్పరియై వెలుగొందగా నాదే, స
త్పరి నీ మహాత్మ్యపాతకాని ధాత్రినిరా నీ నిరంతరే నీ నా
స్థిరతను కలుగుతు మర్త్యాన గహ్వరమందు నటింపఁ గోరుచుక్
భవభవపాశనాశన బర్హిపిలేశ మహేశ యీశ్వరా.

చ. సరసవిలోలలోచనయుత నాగిని నిర్మలమగ్ర నిర్వసం
నాగిని మహత్క్రియల నిపుణత్వ నవత్వ మహాత్మ తత్త్వలక్,
నరులకు నిల్చు సత్యమున సత్కవితా రచనాభిలాషికై
భవభవపాశనాశన బర్హిపిలేశ మహేశ యీశ్వరా.

చ. పురహర! నీ కథాసుధను పూర్ణముఁ గ్రోలఁగఁ గోరినట్టి నా
కరమగు నిక్క దివ్య నైవేద్యంబుగఁ జేయఁగఁ గాని యున్నతా
భరమున మీఁదఁ బెట్టి తాళ్పై భవనీయమనంబు, నింక రా
భవభవపాశనాశన బర్హిపిలేశ మహేశ యీశ్వరా.

చ. సురతతిమిత్ర, దుఃఖహర సూత్ర వినీలచరిత్ర, పార్వతీ
తరుణికళత్ర, భావభవ దర్పవిఖండన నేత్ర, ఘోరదు
ష్కరవిషగాత్రి, సర్వగుణ గణ్యసుపాత్ర, జగత్పవిత్ర, యో
భరభవపాశనాశవరబర్హిళ్లిలేశ మహేశ యీశ్వరా.

చ. పరమ మహాత్త్వ తత్త్వధర వర్గవతంస, వినాశపాంస, దు
శ్చరిత సమూహధ్వంస, యహి సంతతిపూరిత పీవరాంస, ధ
ర్మరతి విహారధన్యజన మానస మానసహంస, క్రొమొక్కదర్,
భరభవపాశనాశవరబర్హిళ్లిలేశ మహేశ యీశ్వరా.

చ. పరమదయామతీ, సుగుణపాలితదివ్య సుధీపతీ, యతి
స్థిరచితభక్తపోషణ రతీ శశిమాళిధురీణ సద్గతీ,
సరసగుణాకృతీ, దురితసంకుల రాక్షసమేఘమారుతీ,
భరభవపాశనాశవరబర్హిళ్లిలేశ మహేశ యీశ్వరా.

చ. స్మరచపలాపహార, దితిజవ్రజభీకర దుఃఖదూర, శం
కర, కరుణాగుణాకర, జగత్పతి పూజితధీర, చంద్రశే
ఖర, హర, వేదసార, భవకానన ఘోరకుఠారధార, యో
భరభవపాశనాశవరబర్హిళ్లిలేశ మహేశ యీశ్వరా.

చ. జరరు జహీనమానస విచార విచార సుచార, కామమ
త్సరమద మోహభూధర శతార, మహేశ్వర, సర్వమంగళా
తరుణి శరీర, ముక్తివనితామతి హర్మ్యవిహార, చేరరా,
భరభవపాశనాశవరబర్హిళ్లిలేశ మహేశ యీశ్వరా.

చ. మరణ మనోహరాంగి ఘన మానసవారిజరాజ, యాత్మభూ
విరచిత లోకరాజ, యజవిష్ణుసుత ప్రతిమాన తేజ, ని
ర్జర వరరత్నరాగ్రజ, వృషధ్వజసక్ భజియింతునయ్య, యో
భరభవపాశనాశవరబర్హిళ్లిలేశ మహేశ యీశ్వరా.

చ. పురహరణ క్రియానిపుణ పుణ్యజనేక్షణా, రాక్షసేశ సం
హరణా, త్రిలోకవంద్యగుణ యార్యవిభూషణ, విష్ణుబాణ, యా
సురతతి హృద్విభీషణ, కుమారవిశోషణ, నన్నుబ్రోవు మో
భరభవపాశనాశవరబల్లిలేశ మహేశ యీశ్వరా. ౼౼

చ. సరసిజ గర్భనాయక, నిశాచరకంటక, భక్తసంతతి
స్థిరభర దుఃఖనాశక, సుశీలక, త్ర్యంబక, గర్వపూరితా
సురవర పట్టణాంతక, యశోధన పాలక, స్తుత్యలోక, యో
భరభవపాశనాశవరబల్లిలేశ మహేశ యీశ్వరా.

చ. ధరవరపుత్రినిర్మలహృదంబుసముద్భవభృంగ యంధకా
సురరిపు గర్వభంగ, యతిశోభమయాంగ దయాంతరంగ, దు
శ్చరిత సమూహవారుత భుజంగ, ప్రియాంబు [illegible] గ నో
భరభవపాశనాశవర బల్లిలేశ మహేశ [illegible] శ్వరా.

చ. తరణి సమానభాసురసి, దానవలోచన. [illegible] నాయకా
ధ్వరవరమూలనాశన, యధర్మవిభంజన. [illegible]
ద్విజన చిత్తరంజన నిరంజన యంజ[illegible]. యో
భరభవపాశనాశవరబల్లిలేశ మ[illegible] శ్వరా.

చ. సురచిరవైభవోన్నత, [illegible] సు
దరమతి నేత, సేవితవిధాత, ప్రదాత, త్రిలోకపూత. స
చ్చరిత, ముకుందనందిత, యశాశ్వతవక్త్రనవీత, కొల్చెదన్
భరభవపాశనాశవరబల్లిలేశ మహేశ యీశ్వరా.

చ. సురపతితుల్యభోగ, [illegible]శోభిత భక్తజనానురాగ, ని
ర్ధరపరనంద్య దివ్యనగ సాంద్రమహాగవియోగ, కర్మదు
స్తర[illegible] మనోభుజంగ[illegible] తప్పక [illegible] భవత్పదద్వయిన్
భరభవ పాశనాశ వర బల్లిలేశ మహేశ యీశ్వరా.

చ. ధరధరధారినాధ రిపుదర్పవినాశ సుహాయుధా! ననుం
గరగున ధన్యుఁ జేయ నినుఁ జాలఁగ వేఁడెదవచ్చి యున్నన
స్సరసున గౌరితోడ సరసంబులు సల్పుము సంతసించెదన్
భరభవపాశనాశ వరబ్రహ్మశిలేశ మహేశ యీశ్వరా.

చ. పరిమితిలేని యీయధిక పాపపుఁబుద్ధికి బుద్ధిసెప్పి దు
ష్పరికరణ ప్రసక్తతను పాంగము భంగముఁ జేసి లింగ! నీ
చరణంపు సేవఁ జేయునటు సల్పి కృతార్థునిఁ జేయుమయ్య నన్
భరభవపాశనాశ వరబ్రహ్మశిలేశ మహేశ యీశ్వరా.

చ. దురితగుణాస్పదంబు బహుదుర్బలకార్యసుసాధనంబు స
చ్చరిత సమూహ చిత్తజలజాతలవిత్రము పాత్రకంబు దు
ర్భరమగు దుఃఖమూలము భవంబెటు నన్నుఁ దరింపఁ జేతువా
భరభవపాశనాశ వరబ్రహ్మశిలేశ మహేశ యీశ్వరా.

చ. పరమపదావలంబకులు భాసురకీర్తి విశారదుల్ మహా
మరగరుడోరగాసురనరామణబ్జకుమాంకులైన దు
ర్భరభవ వ్యాఘ్రగహ్వరముఁ బాయఁగఁ జాలరు రాజశేఖరా
భరభవపాశనాశ వరబ్రహ్మశిలేశ మహేశ యీశ్వరా.

చ ఎఱుఁగి యెఱుంగ కోరికల నెగ్గులఁ జేసితి వాని నన్నిటిన్
మఱువక నీమనోంబుజము నన్ బహుఘోర్తుఁడు పిండటంచు నా
సరసకుఁ జేర రావికఁ నిశాచరకంటక! యేమిచేసెదన్
భరభవపాశనాశ వరబ్రహ్మశిలేశ మహేశ యీశ్వరా.

చ సిరిఁగలవాఁడఁగాను నినుఁ జేరిధనమ్మున మెప్పుఁ జేయఁగా
స్థిరమగు విద్యలేదు నినుఁ జేఁకు మనిచ్చెలు గ్రంధరాజముల్
సరసములతోఁ బఠింపనిక ♦ శర్వా! గ్రహింపుము చిత్తమిత్తునే
భరభవపాశనాశ వరబ్రహ్మశిలేశ మహేశ యీశ్వరా.

చ. పరమదురాత్ములౌ దనుజసుర వర్గము పుట్టిన వెన్ని పుట్టిన
ద్భుతమగు కోపమోహక నుదారగుణంబునఁ జక్కఁబంపి
శరణము వేఁడి పాతకము శంభు! దహింపవెయన్నఁ బ్రోవవే
భరభవపాశనాశ వరబ్రహ్మపురేశ మహేశ యీశ్వరా.

చ. సరసగుణాన్వితుల్ సుతులు చచ్చిన దైన్యము నొంది చింతచేఁ
గరము వసిష్ఠమౌనిసతి కాయముఁ బాయఁగఁ జేయఁబూనినన్
ధరణిశుభప్రబోధమునఁ ద్వత్పదయుగ్మము నమ్మఁ బ్రోవవే
భరభవపాశనాశ వరబ్రహ్మపురేశ మహేశ యీశ్వరా.

చ. పరుఁడనవచ్చి నిచ్చలుఁ బ్రసాదిను డన్నఘనుం డునిన్ననా
దరణముఁ జేసి పుక్కిటను దాల్చినసీరముఁ మీఁదనూఁచి దు
ర్భరమగు మాంసమిచ్చినఁ నిరామయ! చేయవె! చిన్మయాత్మునిన్
భరభవపాశనాశ వరబ్రహ్మపురేశ మహేశ యీశ్వరా.

చ. ఆహార మెన్నిమార్లు నిను నాన్నెడి వేఁడినఁ గానరావు త్వ
త్పదగుణానునైనఁ జూపవు వృథా యొనరింపక నాదు జన్మమున్
త్వరితమువచ్చి కన్నులకు భవ్యపురూపముఁ జూపు ధూర్జటీ
భరభవపాశనాశ వరబ్రహ్మపురేశ మహేశ యీశ్వరా.

చ. పురహరి కేశిధాత్రులను ముప్పురమూర్తుల సృష్టిఁ జేసి య
స్థిరమగు పంచభూతముల చేతను నిర్మితమైన లోకసం
హారణము పెంపుపుట్టుకను మాయనొసంగి వెలుంగవే భవా
భరభవపాశనాశ వరబ్రహ్మపురేశ మహేశ యీశ్వరా.

చ. స్థిరముగఁ జేసి చిత్తమును చిన్మయకాంతను గూడియుండినన్
మరుఁడు భవత్పరితాప మహిమంబరయంగను లేక వేగమే
సురుచిరమైన బాణమును జొన్పమనంబున సంహరింపవే
భరభవపాశనాశ వరబ్రహ్మపురేశ మహేశ యీశ్వరా.

చ. స్థిరరహితప్రపంచముల శేషపుఁగాలములోన ఘోరసా
గరమున ముట్టిపోయిన సశాంకవిలాసములోడ నిత్యముఁ
బరఁగెడి యేకబ్రహ్మమును పావనమూర్తిని నిన్ను నెన్నెదన్
భరభవపాశనాశవరభక్తిదలేశ మహేశ యీశ్వరా.

చ. ఉరుశుభశోభనాన్వితమహోత్తమ చిన్మయకామినీమణిన్
బోరయుచుఁగాంచివే గిరిజ పూర్ణవికాసము శారవిందముల్
బరిగెడు నీదుభావమును భవ్యపుజోరు సమాశ్రయించెదన్
భరభవపాశనాశవరభక్తిదలేశ మహేశ యీశ్వరా.

చ. కరములనంబికాకుచవి-కర్షణమూర్తివియుయ్యుఁదత్ప్రయో
ధరములఁగాంచిమేనుహిమధామధరాధరయుగ్మమంచున
త్వరముగభ్రాంతిఁజెందెడిభ-వద్భ్రా దయాంబుజముల్ దలంచెదన్
భరభవపాశనాశవరభక్తిదలేశ మహేశ యీశ్వరా.

చ. ధరధరముగ్రబాణము, రథాంబుధరాతల మాంబుజాక్షి భా
స్కరులుమఁజక్రయుగ్మము, సుసారథిసారసజుండుఁగాగ నీ
శ్వరిమతిఁశోడనేగి పురభంగమొనర్చినవిన్ దలంచెదన్
భరభవపాశనాశవరభక్తిదలేశమహేశ యీశ్వరా.

చ. శిరమునబాలచంద్రుఁడు, నశేషపుఁజక్షువృషాలమందు, దు
ష్కరగరళాకరుల్ ఫణులు కంఠమునందు, నుమాలలామయున్
సరసనునుండ, దివ్యసుఖసంపదఁబొందెడినిన్ దలంచెదన్
భరభవపాశనాశవరభక్తిదలేశమహేశ యీశ్వరా.

చ. సరసిజనాభవాగ్పతులుసత్సఖులు, గ్రతపోవిశారదుల్
సురలుసుసేవకాజనులు, రుద్రగణంబులువాద్యఘోషకుల్,
తురఁగముగోపుగాధరజతో సుఖయింపఁగఁజో హైనిత్యముల్
భరభవపాశనాశవరభక్తిదలేశ మహేశ యీశ్వరా.

చ. శిరముసభః ప్రదేశము, శుచిప్రభృతిభాస్వరతారకాతతీ
శ్వరులుమహోగ్రనేత్రములు స్వర్గపథావనిమధ్యమధ్యయుఁ
జరణయుగమ్మధోతలము సల్పివసింపవెదివ్యమూర్తివై
భరభవపాశనాశవరబర్హిలేశ మహేశ యీశ్వరా.

చ. హరివిధిముఖ్యకీర్త్యము, మహత్తరమానిజకోన్నతంబు, దు
ష్కరమరితాన్వితప్రకరగాధము, వంతము, కల్మషంబు, భా
స్కరశతకోటితేజము, విఖండితకామము, నీదుకాయమో
భరభవపాశనాశవరబర్హిలేశ మహేశ యీశ్వరా.

చ. సిద్ధగుడైనకేశవుఁడు గీష్పతిమైనటువంటిబ్రహ్మ, యా
యిరువురుగ్రోధ్రపతామునవెంతయు నీకులమంచుఁబోనినీ
సరసకుఁజేరఁగ్రౌంచ్యముగు సంగరమాపిస్వరూపుఁజూపవే
భరభవపాశనాశవరబర్హిలేశ మహేశ యీశ్వరా.

చ. సురగరుడోరగాసురులు శ్రాహయలుదైవములంచుభ్రాంతిచే
నిరతమునన్యదేవతలనేర్పున గొల్చుచునుంద్రుమశక్యమే
యెఱుఁగభవన్మహామహిమ లీశ! సమస్తజగత్తల బులక
భరభవపాశనాశవరబర్హిలేశ మహేశ యీశ్వరా.

చ. నిరతము నీదునామమును నిర్మలమొప్పసుభక్తితోడ నే
మరకఁదలంచెదన్ త్రిజగన్మాన్య! మహోన్నత! దీనరక్షణా
కరుణనొకింతబంపివిషకర్మము దున్మనుఁగొల్పుమయ్యయో
భరభవపాశనాశవరబర్హిలేశ మహేశ యీశ్వరా.

చ. ధరవరధారినాభితల తామరసోద్భవసృష్టితావని
భరమువహించిమించినకృపానిధిముంచుము భక్తపారముం
వరలెడినీకు నేనొకఁడభారమె! ప్రోవఁదలంచియుండిన౯
భరభవపాశనాశవరబర్హిలేశ మహేశ యీశ్వరా.

చ. ధరణినీకుఁదుల్యులగుధన్యులనన్యము, నన్నునంటిము
ష్కృతులును లేరుహా! తెలిసెసత్యము! సత్యము! నిత్యమింకత్వ
త్స్ఫురితపదాంబుజంబులను చుంబనఁజేసెదసాంబ! చూపవే
భరభవపాశనాశవరబర్హిశిలేశ మహేశ యీశ్వరా.

చ. నిరయము మీమహోన్నతవినీలచరిత్రముల౯ బఠించిన౯
దురితులు, కామలోభముఖదోషులు, భూతపిశాచజాలముల్
పరువవె! దూరదూరముగ బాధలఁ జెందిముకుందవందితా
భరభవపాశనాశవరబర్హిశిలేశ మహేశ యీశ్వరా.

చ. భరపరితాపదూరము, శుభప్రదమా, త్రితరక్షణంబు, పా
మరవరమర్త్యభీకర మమారుషసత్త్వము. మన్మథతాపసో
త్కరపరితోషము, వ్యయమగాధము కొల్చెదనీదునామముల్
భరభవపాశనాశవరబర్హిశిలేశ మహేశ యీశ్వరా.

చ. పరమపదంబు, భవ్యగుణపావననిర్జరపూజితంబు, సా
గరసుతనేతధాతశచికాంతనివాసనిర్జితంబు, త్వ
ద్ధరణిధగంబు, శంభు! ననుదాసినిఁజయ్యనఁజేర్పుమయ్యయో
భరభవపాశనాశవరబర్హిశిలేశ మహేశ యీశ్వరా.

చ. సరసకథాప్రసంగములసల్పఁగవాక్కును, నీదురూపముల్
విరివిగఁజూడనేత్రములు విశ్వపతీ! వినవీనులు౯ దయా
పరుఁడవునైనయొసఁగినను పాపులునిన్నెపుడు౯ భజింపరో
భరభవపాశనాశవరబర్హిశిలేశ మహేశ యీశ్వరా.

చ. భరదురితోన్నతాన్వితపు భావసముద్రమునందునున్నపె౯
గరళముగ్రోలివేగముగఁ గంఠగతంబుగదానిజేర్చిమీ
కరమపవిత్రపుణ్యనదిఁ బారగఁజేయుముమున్మనమ్మున౯
భరభవపాశనాశవరబర్హిశిలేశ మహేశ యీశ్వరా.

చ. సురతరువయ్యె నర్థులకు శూరుఁడవయ్యును శూరకోటికిన్,
హరిజమనోంబుజంబునకు నర్కుఁడవయ్యును, దుర్మదాళికిన్
సుసుచిరఖడ్గరాజమయి శోభిలుచుండెడినిన్ స్తుతించెదన్
భరభవపాశనాశ వరబ్రహ్మగిరీశ మహేశ యీశ్వరా.

చ. సురదితిసూనులందఱును జోద్యము కల్గఁగఁ గవ్వముఁద్రిగా
నురగము పైనరజ్జువుగ నూలొనఁజేసి మహాంబురాశిలోఁ
దరవఁగఁబుట్టినట్టి భయదంపువిషంబును త్రావినావు, యో
భరభవపాశనాశ వరబ్రహ్మగిరీశ మహేశ యీశ్వరా.

చ. ఎఱుఁగక త్వన్మహత్త్వమును నెంతయు గంగతరంగరంగితై
హరిసుతధాత కల్పితమహత్తరలోకవిభంజనక్రియా
భరధరమైన వేగముగ భంగముఁజేసితలన్ ధరింపవే
భరభవపాశనాశ వరబ్రహ్మగిరీశ మహేశ యీశ్వరా.

చ. పరనుకిరాతుఁడై పిత్రుసువాక్యవిసర్జనుఁడై విహీనుఁడై
తరుణిపిలోలుఁడై కుజనధర్మవివర్ధనుఁడై యసత్యుఁడై
తిరిగెడి దుర్మతిన్ గుణాధికున్ ధననాథునిఁ జేసినావ హో
భరభవపాశనాశ వరబ్రహ్మగిరీశ మహేశ యీశ్వరా.

చ. హరి, పరమాత్మ నీవయని యాత్మఁదలంచి భవన్మహాత్మ్యముల్.
నిరయము సంస్మరించుచును నిల్చిమహీధరమందుఁ గూర్మితోఁ
వరలినఁ వానికివి! ఘనవస్తు మహోన్నత భాగ్యభోగ్యముల్.
భరభవపాశనాశ వరబ్రహ్మగిరీశ మహేశ యీశ్వరా.

చ. నరునకు గ్రీష్మకాలమున నట్టడవిన్ బడిసు భ్రనీరముల్.
దొరికినభంగి సంసరణ దుఃఖభరంబునఁ దూలువానికిన్
బరమపదంబు కల్గుగతిఁ ద్వత్పదచింతనఁగూర్చినావహో
భరభవపాశనాశ వరబ్రహ్మగిరీశ మహేశ యీశ్వరా.

చ. జరుఁడగుసప్తుఁ డిచ్చలును సంస్మరణంబొనరించినిన్ను సం
సరణముఁ బాయవచ్చునని మాన్యులనుర్ విషయైక వాంఛచే
నిరతముఁ గోలుపుచ్చి పెనునీచులఁబోలె ధనంబుఁ బాయకో
భరభవపాశనాశ వరబర్హిశిలేశ మహేశ యీశ్వరా.

చ. నిరుపమభాగ్యవైభవము నిత్యము మూర్గెడి నాడు నిగ్గియా
సిరిహితమైన కాలమునఁ జింతిలియాతురతాంతరంగులై
కరము నినెంతు రేరికినిఁ గష్టముఁ గల్గినఁగాదె దైవముల్
భరభవపాశనాశ వరబర్హిశిలేశ మహేశయీశ్వరా.

చ. హరప్రియపుత్రసంభృతమహత్త్వజగత్ప్రియ భారనేత వై
దురితులఁ జేయుచుంటివలె దుఃఖులఁబాపియు! నీకు పార్వతీ
శ్వర! సుతుఁడెంతపాతకము సల్పినఁ దండ్రి హరిఁ బఁజూచునే
భరభవపాశనాశ వరబర్హిశిలేశ మహేశయీశ్వరా.

చ. పరమపద ప్రసన్నదినయి భాసిలుచున్నటువంటి నాకుని
నరతతి నుత్తరింపఁదగునాయని యెంచి స్వరిత్కుణక్రియా
పరుఁడవుసోదు వేళ్ళ విన వా! కన వా! మును వారికర్మముల్
భరభవపాశనాశ వరబర్హిశిలేశ మహేశ యీశ్వరా.

చ. దురితనిధానపంక్తియగు దానవరుద్రదైత్యుల కిచ్చినావు శ్రీ
వరభరదివ్యమోక్షమున వారితనీచున కిచ్చినావు సుం
దరపదవీప్రమోదమును నాకిఁక నేమియొసంగఁజూచెదో
భరభవపాశనాశ వరబర్హిశిలేశ మహేశయీశ్వరా.

చ. మరుదరి ఘోరదర్పమున గ్రమ్మగుసురావళిఁజూచి శౌరియుఁ
గరము ఫలప్రదాతవని నమ్మినఁ నెమ్మనమందొసంగవే
యరిజన భీమతేజము మహాద్భుతవాజముఁ జక్రరాజముఁ
భరభవపాశనాశ వరబర్హిశిలేశ మహేశ యీశ్వరా.

చ. హరిసుతుఁడిద్ధతేజుఁడు మహాత్ముఁడు, కౌరవవారిరాశిను
త్తరణముఁగోరి ఘోరమగు తాపసవృత్తినిఁబూని నిష్ఠతోఁ
బరగినవానికిచ్చితివి పాశుపతాస్త్రము భవ్యశస్త్రముల్
భరభవపాశనాశ వరబద్దిశిలేశ మహేశ యీశ్వరా.

చ. అరిహర క్రూరసన్మృత్రవను బాధపగర్వవిముక్త జాతదు
ర్దురిత పిశాచదేవతకు దూరముఁజేయవె! కొల్చినన్ గిరీ
శ్వర! జితరూపచంద్రుసిల సద్గుణసాంద్రుని నిర్జరేంద్రునిన్
భరభవపాశనాశ వరబద్దిశిలేశ మహేశ యీశ్వరా

చ. కరియు భుజంగరాజమును గాఢతరంబగు ప్రేమచేత ని
న్నిరయముఁగొల్చి తద్ద్వయము నీచవిరోధముఁబూని, చావ, నీ
వ! రయము భక్తులకును, నవారితమోక్షము దైవపక్షముల్
భరభవపాశనాశ వరబద్దిశిలేశ మహేశ యీశ్వరా.

చ. గుహనసనిల్పి మానసము కోర్కెలఁగూర్చి రజస్తమోగుణో
త్కరముఁ గరంబు జంపిసను ధ్యానము సల్పినఁ జేయవే జగ!
ద్వరుసిగఁ వంద్యశేషుని నపాకృతదోషుని భక్తపోషునిన్
భరభవపాశనాశ వరబద్దిశిలేశ మహేశ యీశ్వరా.

చ. ధరరుహ మొక్కలేసినొక దాసిహరింపఁగ బాణముగానిన్
వరగి ఘటంబు తెజ్జలము పారిసనుండనాపఁగఁ జేసి తు
త్తరణము భీము! వ్యాధుని, సుధర్మవిరోధిని క్రూరనాథునిన్
భరభవపాశనాశ వరబద్దిశిలేశ మహేశ యీశ్వరా.

చ. హరి, హరనూత్ముఁ, డీశుఁడు, మహాత్ముఁడు ధర్ముఁడు, సత్యుఁడంచునీ
సరసముఁ జేరి వాదములు సల్పినబాధనఁ జేయుఁలేవె! యీ
శ్వరసముడైన వ్యాసుని సద్గుణభాసుని విష్ణుదాసునిన్.
భరభవపాశనాశ వరబద్దిశిలేశ మహేశ యీశ్వరా.

చ. పరమఘనప్రదాన్వితపు భవ్యముఖంబొనరింప నెంచి యూ
దరమునఁ బిల్వమాలిని దానిఁ జేయఁగఁ బూనఁగూర్చినా
వరమరలేక దక్షునిఁ మహాబలదక్షునిఁ వంద్యదక్షునిన్
భరభవపాశనాశవరబద్రిగిరీశ మహేశ యీశ్వరా.

చ. అరయఁగ నీమహామహిమ సంఘముఁ బొత్తముసేలె ద్వగ్గిరిన్
గురుతరశక్తి నెత్తినననూనవిపత్తునముంచి, వేడినన్
బరమసుఖాత్ముఁ జేయవె! విభంగవికుంఠునిఁ బంక్తికంఠునిన్
భరభవపాశనాశవరబద్రిగిరీశ మహేశ యీశ్వరా.

చ. పరమదయామయుండవని భావనఁ జేసియుఁగాదె! సన్నుఁ సం
బరము మనంబునన్ మిగుల మాటికిమాటికిఁ బ్రస్తుతించుటల్
వరద! భవత్కృపామృతముఁ లబ్ధముఁ జేయవు లేశమాత్రమున్
భరభవపాశనాశవరబద్రిగిరీశ మహేశ యీశ్వరా.

చ. పరిమితశూన్యహృద్గహన వాంఛన పాదపకర్మసంతతి ను
ర్భరబహుళానలంబునఁ గృపామయ! పావనమైన త్వద్దయా
భరితమహంబు పూరముల భస్మముఁ జేయుము మామనోహరా
భరభవపాశనాశవరబద్రిగిరీశ మహేశ యీశ్వరా.

చ. ఉరుతరమైన నీదుచరితోద్భవభవ్యసుధారసంబులన్
నిరతముఁ గ్రోలువాడితర నీచులఁ గొల్వఁడు గాదె రుద్ర! ప
ద్మరసము నాను తేటియొక త్రాగుసహపుష్పము నాశ్రయించునే
భరభవపాశనాశవరబద్రిగిరీశ మహేశ యీశ్వరా.

చ. ధరధరధాతుసన్మునివితాన విమోచనకారణంబుఁ త్వ
చ్చరణరజఃప్రసారమునఁ సారమునానిన వానికంటెనున్
విరివిగఁ జూడ ముక్తుఁడన నేర్తుగలండె! చరాచరంబులన్
భరభవపాశనాశవరబద్రిగిరీశ మహేశ యీశ్వరా.

చ. ధరసదసద్వివేకమును దాల్పక సజ్జన నిందలన్ నిరం
తరమును బొందుదుర్జనులు దావకపాదములాశ్రయించినన్
మరణసమీపకాలమున మాన్యులఁ జేసిన మూర్తివీవె కా
భరభవపాశనాశ వరబర్హిశిలేశ మహేశ యీశ్వరా.

చ. సరసిభవోత్కరంబులు నిశాసమయంబున చంద్రకాంతికిన్
గరలి మనోధినాథుఁడగు నిర్మలభానునిఁ గాంచనోపు భా
తి, రయమునిన్ గనంగ మతి నీయుత! యాతురతన్ వహించెదన్
భరభవపాశనాశ వరబర్హిశిలేశ మహేశ యీశ్వరా.

చ. సరసవిహీనసంకగుణ సంకుల ఘోరవికార కాముకు
త్సరమద మోహదుర్గయువితానవిబంధిత చిత్తులైనవా
దరహతి రక్షణార్థము వృథా మొనరింతురు జీవమంతయున్
భరభవపాశనాశ వరబర్హిశిలేశ మహేశ యీశ్వరా.

చ. సురమున దృష్టమువ్వాముఁడు సర్వహబాహుబలోన్నతంబునన్
బరువిడు భీతసంగరు కృపారహితంబునఁ జేసునైవడిన్
ద్వారితమువచ్చి కిల్బిషక దంబమునగ్గని వెంబడించెదన్
భరభవపాశనాశ వరబర్హిశిలేశ మహేశ యీశ్వరా.

చ. నిరతము చచ్చిపుట్టుచును నిత్యము జన్మమటంచు నెంచి యా
దరమున మానవాధములు ద్రవ్యనిరూఢిత మోహబద్ధులై
దురితము నాశ్రయించి సుఖదూరపదంబులఁ బొందుచుందురో
భరభవపాశనాశ వరబర్హిశిలేశ మహేశ యీశ్వరా.

చ. అరయుతమూ యనూనవనమున్ మనమున్ గనలేక గోత్రభి
త్సరనిజపుత్రశార్ఙ్గధర సంగము పొంగము భంగమొంద నీ
సరసకుఁ జేరితిన్ ఫులసాదనమోదముఁ బొందుతద్వినిన్
భరభవపాశనాశ వరబర్హిశిలేశ మహేశ యీశ్వరా.

చ. ధరణితలోన్నతంపుహిమధామ సమానధనమ్ము గోరలే
దు రుతరజిష్ణురాజ్యపద మూరకనిమ్మని వేడలేదు, నీ
కరుణను జూపివేగనను గావుమటంచును వేడుచుంటినో
భరభవపాశనాశవరభక్తపోశ మహేశ యీశ్వరా.

చ. సిరిగలవాని నందరును జెంతకుఁ జేరఁగఁదీసి నీవహో
కొరవ పరోపకారివని తోరపుమాటల బుజ్జగించి యా
సిరిదమపాలఁ జేసికొని శీఘ్రము సౌఖ్యవిదూరు జేతురో
భరభవపాశనాశవరభక్తపోశ మహేశ యీశ్వరా.

చ. గురుతరకోపతాపమునఁ గ్రూరులరై చరియించి మానిసుల్
పరధన సంగ్రహంబున విభాసితులై లలనాలలామలన్
బాధయుచు మాయచేఁగలుగు ముందటికష్టము గానఁబోరహో
భరభవపాశనాశవరభక్తపోశ మహేశ యీశ్వరా.

చ. దురితము లాయనంతములు కోపములా పదివేలు, దుర్గుణాల్
పరిమిత శూన్యముల్, కుజనవారహితంబధికంబు, శైలజా
వర! యెటునిన్నుఁ గాంచెదనొ పాపగుణావృతఘోరదేహినై
భరభవపాశనాశవరభక్తపోశ మహేశ యీశ్వరా.

చ. అరగడియైన నీదుచరణామృతధారల నారగింపఁ లే
క రతిమతీసుసంగరవికారవిలోల మనస్కులై గడిం
చిరి చిరసౌఖ్యముల్ నిమిషసేవితబిల్వదళోత్తమంబునన్
భరభవపాశనాశవరభక్తపోశ మహేశ యీశ్వరా.

చ. స్మరహర! మన్మహాఘముఖమండల ఖండనమండనుండవై
నిరతమునుండదండిగను నెమ్మనమందున వేడెదన్ దయా
కర! యిదితప్పటంచనకు తాల్మివిభుండడఁ బల్కుముముందుమున్
భరభవపాశనాశవరభక్తపోశ మహేశ యీశ్వరా.

చ. అరులకు భీతిస్ఫూర్తి, కలుషాళికిఁ బ్రహారపరశ్వధంబు. కిం
కరయుత భానుసూనునకుఁగంటకమా భవదీయ నామముల్
గరమున సర్వదుర్మదుల గర్వముఁబోవిడనాడఁ జేసెదర్
భరభవపాశనాశవరబర్హిశిలేశ మహేశ యీశ్వరా.

చ. పరమ విరోధికిన్ సుఖము భ్రష్టునకున్ శుభతల్పముల్ నిశా
చరులకు మోక్షమెంచగ నశక్తులుగా భవదీయమాయయున్
భరవర మంత్రమర్మమును పావనమానవమాన్యమర్త్యులున్
భరభవపాశనాశవరబర్హిశిలేశ మహేశ యీశ్వరా

చ. హరిగురుపుంగసారమును నారసిసారసవారముల్ మహా
తర విభవాంబు మానుగఁదానక భాసురకీర్తిరేఖలన్
విరసముతోఁ బఁగాంచి తమ నేర్పునుప్రిడిరి యన్యదేవతల్
భరభవపాశనాశవరబర్హిశిలేశ మహేశ యీశ్వరా.

చ. ఉరమున నిందిరారమణి యుగ్రసుదర్శనశంఖ చాపముల్
కరమున నారదాదిమునికాంతులుఁ బ్రాంత ననంతశాంతులున్
సరసున నొప్పనట్టిహరి సన్నుతినిన్నొరింపఁ జోద్యమా
భరభవపాశనాశవరబర్హిశిలేశ మహేశ యీశ్వరా.

చ. అరమరలేక మ్రొక్కెద మహాఘవిమర్దన! నాదుచిత్తమున్
గురుతరమైన పాత్రమునఁ గోమలమైన భవత్పదద్వయిన్
నిలుపఁగ నిమ్ము జ్ఞానపువనంబున పోలికఁ జేతునయ్య, యో
భరభవపాశనాశవరబర్హిశిలేశ మహేశ యీశ్వరా.

చ. పరగుణపీతచేత సవిభాసిత కేశవమూర్తివైన ని
ర్జరపరిమాని సజ్జనవిచారితహృద్యుతధాతవైనఁ ద
క్కొరకులనుస్సిసఁ గానరు మహోజ్జ్వలవాసముఁ జిద్విలాసమున్
భరభవపాశనాశవరబర్హిశిలేశ మహేశ యీశ్వరా.

చ. నరవరదేవతాపస జనార్దన విశ్వసృట్చ్రితింబు, పెక్
భరదురితాస్పదప్రతతి నాశము, వేదచయుంబు, చండికా
వర! నినుఁగాన లేవనఁగఁబాపులు నిన్నెఱుఁగంగఁశక్యమే
భరభవపాశనాశవరబల్లిశతేశ మహేశ యీశ్వరా.

చ. స్మరహర! పంచపాతకవిమర్దనభారధురీణకాశికా
పురము ఖరప్రయాగముల మోదముఁగాఁగనలేదు స్నానముల్
జరుపఁగలేదు దివ్యనదులన్ నను నెవ్విధిఁబ్రోవఁజూచెదో
భరభవపాశనాశవరబల్లిశతేశ మహేశ యీశ్వరా.

చ. పరమకృపాతిరేకమునఁ బాలనఁజేయన నర్హుఁడంచునో
దురితుఁడనంచునో, సుగుణదూరుఁడంచునో ప్రోవవక్కటా.
నిరయముఁగొల్చుఁపీడుమయు నీయనుమానమనూనమానసా
భరభవపాశనాశవరబల్లిశతేశ మహేశ యీశ్వరా.

చ. సరసముతోడఁగొల్చెదను సర్వజగద్ధిత శార్జినందన
స్మరశరపాతవేగ హత సంభృతియోగము దుర్గనప్రజే
శ్వరమదదుర్వియోగముల సద్గుణమార్గిత దివ్యమార్గముల్
భరభవపాశనాశవరబల్లిశతేశ మహేశ యీశ్వరా.

చ. హరి, పరమేష్ఠ్యమర్త్యరమణామర దైత్యమునీంద్ర బృందహృ
త్సరసిజముల్ వడంకఁగను ధాత్రిధరింబనఁగా వరాహమై
వరద! రసాతలాన్వితభవచ్చరణంబులఁగానలేక హా
భరభవపాశనాశవరబల్లిశతేశ మహేశ యీశ్వరా.

చ. అరయుచు వేదశాస్త్రముల నద్భుత ఘోరతపః ప్రశక్తిచేఁ
బరఁగుచు భీకరాన్వితశుభప్రదమౌహరయోగబంధముల్
జరుపుచుఁ బెద్దకాలము వృషధ్వజనిన్ గనఁజాలరయ్య, యో
భరభవపాశనాశవరబల్లిశతేశ మహేశ యీశ్వరా.

చ. పురహర! నాకలోకసుఖమూలము, సజ్జనరాజితంబు, సం
సరణసముద్రబాడబము సంహృతపాతకసన్నిపాతమో
వరద! షడక్షరకారము, శుభంబగు దానినిఁగానఁడే నరుం
భరభవపాశనాశవరబ్రహ్మగిరీశ మహేశ యీశ్వరా.

చ. సిరిగలవాఁడనే యెపుడుఁ జేరెదఁ లచ్చిని బోలె సంతతం
బురుతర భాగ్యభోగ్యులయి యున్నతదివ్యమహాబలాఢ్యులై
వరలు సుపర్వనారమున నాటిత్రపేమనుఁ బ్రోవుచుండవో
భరభవపాశనాశవరబ్రహ్మగిరీశ మహేశ యీశ్వరా.

చ. మురిపెము లోడఁ గొల్చెదను మోదముఁ గాంచుచుఁ జక్రిజాదిపా
మరపుష్పిశీలకాంతయుతమై సురతాపసచిత్తవంద్యమై
బరఁగెడు చిద్విలాసమును భవ్యసమున్నత మోక్షలక్ష్మికై
భరభవపాశనాశవరబ్రహ్మగిరీశ మహేశ యీశ్వరా.

చ. హరహరయంచుఁ బ్రొక్కెద దయామయ! సంతససాగరంబునన్
దిరుగుచుఁ సంతసంబును శివలసుధాకర! చేతనన్ను
తరణముఁ జేయుమయ్య యొకఁడప్పుడి దెప్పటికైనఁ గాని యో
భరభవపాశనాశవరబ్రహ్మగిరీశ మహేశ యీశ్వరా.

చ. స్థిరహితంబు చిత్తమును జేదకమూనె, యమోఘపుణ్య మహా
మనమును దాకమూనె, స్మృతిమానసమూనె, భవత్పదాబ్జసం
స్మరణమొనర్చి వ్యగ్రయుత జన్మసముద్రము దాటఁగోరితిన్
భరభవపాశనాశవరబ్రహ్మగిరీశ మహేశ యీశ్వరా.

చ. హరి! హర! చాలునీ స్తవము లిన్నియు నర్పకమున్ననంబునన్
గురుతరపుణ్యమానసమనోహర గౌరవనగోత్రముంబు, స
త్వరముగఁ జేర్చి యాభవలశల్ బరిమాన్పఁగ దయ్యవేగమే.
భరభవపాశనాశవరబ్రహ్మగిరీశ మహేశ యీశ్వరా.

చ. వరకరుణాంతరంగ! బుధవారిధిచంద్రమ! చంపకంబులన్
సురుచిరపుష్పముల్ గలిపి చోద్యముఁగల్గగ మాలఁగూర్చితా
దరమునఁ గంఠమందు నను దాల్చివరించినకోర్కెవిమ్మయా
భరభవపాశనాశవరబత్తినిలేశ మహేశయీశ్వరా.

చ. వరద! పురందరాది గుణబంధుర వంద్యముకుంద దివ్యసుం
దర చరణారవింద భజనవ్రతదక్ష ముకుందరామ సుం
దరియుగ నంతనుండ ననుధన్యునిఁ జేయుము బాపయాఖ్యుడన్
భరభవపాశనాశవరబత్తినిలేశ మహేశ యీశ్వరా.

శ్రీ శ్రీ శ్రీ

సంపూర్ణము.



ఆర్యవైశ్య ముద్రాక్షరశాల,

గుంటూరు.



మా ముద్రాక్షరశాలయందు, గ్రంథములు, నవలలు, నాటకములు మొదలగునవి చక్కనిఅచ్చుతో సరసమగు ధరలకు ముద్రింపబడును

హుండీలు, లెటరుపేపర్లు, క్యాలండర్లు, మొదలగునవి, సంస్కృతము, హిందీ, మహారాష్ట్రము, అరవము తెలుగు, ఇంగ్లీషు భాషలలో పలురంగులలో చిత్ర విచిత్రములుగా, అతిత్వరితముగా మిక్కిలి తక్కువ ధరలకు తయారుచేసి యివ్వబడును.

మరియు ఎగ్రేవింగు, బైండింగు, రబ్బరుస్టాంపులు, ఎంబాజింగు, డైసింకింగు మొదలగునవి బహుఅందముగా చేయబడును.

యస్. యస్. ఆర్. గుప్త అండు బ్రదర్సు,

ప్రొప్రయిటర్సు.

13722